విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 10, జూన్ 2024

సిద్దేశ్వరం అలుగు నిర్మాణ ఆందోళనకు సీపీఐ జిల్లా సమితి సంఘీభావం

విశాలాంధ్ర- నంద్యాల: రాయలసీమ కరువు పరిష్కారానికి, శ్రీశైలం ప్రాజెక్టు జీవిత కాలం పెరగడానికి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈనెల 10న రాయలసీమ సాగునీటి సాధన సమితి చేస్తున్న ఆందోళనకు సీపీఐ జిల్లా సమితి సంపూర్ణ సంఘీభావం తెలియజేస్తూ ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొంటామని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చారిత్రాత్మక రాయలసీమ ఉద్యమ నేపథ్యంలో పాలకులు రాయలసీమ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రధాన రాజకీయ పార్టీలు రాయలసీమ అంశాలను తమతమ మ్యానిఫెస్టోలలో ప్రకటించాయని,కానీ పాలకులు పదేళ్లుగా ప్రకటనలతో కంటితుడుపు చర్యలతో రాయలసీమను మోసం చేశారని ఆరోపించారు.దీంతో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు పురోగతి సాధించకపోగా, సాగునీటి నిర్మాణాలు శిధిల నిర్మాణాలుగా నేడు దర్శనమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన సాగునీటి హక్కులకు కేంద్రం గతేదాది అక్టోబర్‌లో తీసుకొచ్చిన గజిట్ నోటిఫికేషన్తో గండికొడుతున్నా,పాలక,ప్రతిపక్షాలు నోరుమెదపక రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు హక్కుగా ఉన్న నీటిని కూడా పొందకుండా ఉండే పరిస్థితిని కలగజేస్తున్నాయని విమర్శించారు. రాయలసీమ సమాజం ఇప్పుడు మేలు కోకపోతే రాయలసీమ భవిష్యత్తు అంధకారంలోకి పోతుంది. రాయలసీమ త్రాగు, సాగునీటి అవసరాలకు, పరిశ్రమల అవసరాలకు నీరు లభించని పరిస్థితి ఏర్పడుతుందని, దీంతో భావితరాలు రాయలసీమలో నివసించడానికి, యువత ఉద్యోగాలకు, మొత్తం మీద రాయలసీమ భవిష్యత్తుకు తీవ్ర విఘాతం కలుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఈనెల 10న చేపడుతున్న సిద్దేశ్వరం అలుగు 8వ వార్షికోత్సవంలో పెద్దఎత్తులో విద్యార్థులు, యువత, రైతులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగస్తులు, వివిధ వృత్తుల నిపుణులు, ప్రజలు పాల్గొని సీమ భవిష్యత్తుకు పాలకులపై ఒత్తిడి పెంచే కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.

రామోజీరావు మృతికి సీపీఐ జిల్లా సమితి సంతాపం

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు అనారోగ్యంతో తుది శ్వాస విడిచారని, వారి అకాల మరణానికి సీపీఐ జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్‌లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు తెలుగుభాషాసంస్కృతికి, అభ్యున్నతికి ఈనాడు దినపత్రిక ద్వారా పెద్దపీట వేశారని గుర్తుచేశారు. సహజ పదకోశాలతో అన్యాయానికి గురవుతున్న అనేక మంది ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పత్రిక ద్వారా అవిరాళంగా కృషి చేశారన్నారు. అన్నదాత మాసపత్రిక తీసుకొని రావడం ద్వారా వ్యవసాయ రంగంలో అనేక మెలకువలు చూపి అక్షర నీరాజనం చేశారన్నారు. పత్రికా ద్వారానే కాకుండా దేశంలోనే అన్ని భాషలలో వార్తా సంస్థలను స్థాపించి తెలుగు ఖ్యాతిని దేశవ్యాప్తంగా తెలియజేశారన్నారు. దేశంలోనే అందమైన రామోజీ ఫిలిం సిటీని నిర్మించాడని, ఈటీవీ ద్వారా ప్రసారమయ్యే పాడుతా తీయగా ద్వారా ఎందరో గాయకులకు మంచి జీవితాన్ని అందించాడన్నారు.రామోజీరావు మరణం దేశానికి తీరని లోటన్నారు.ఆయన మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

మద్దమ్మ అకస్మిక మరణం -సీపీఐకి తీరని లోటు

విశాలాంధ్ర-మహానంది: మహానంది పంచాయతీ సీపీఐ వార్డు సభ్యురాలు కామ్రేడ్ మద్దమ్మ అకస్మికంగా మృతి చెందింది. సీపీఐ జిల్లా సమితి ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. సీపీఐ నాయకులు మహానందిలోని ఆమె స్వగృహంలో పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహా నంది మండలంలో సీపీఐ ప్రజాసమస్యల కార్యక్రమంలో ముందుండి పోరాడమే కాకుండా మండల సహాయ కార్యదర్శిగా ఉన్న ఆమె కుమార్తె మహేశ్వరమ్మకు అండగానిలుస్తూ ప్రోత్సహిస్తూ ఉండుండే వారన్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో మహానంది పంచాయతీ వార్డు సభ్యుర్యాలిగా ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనిగుర్తు చేశారు. ఆదర్శ మూర్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆమె మరణం పట్ల సీపీఐ జిల్లా సమితి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ.ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సాను భూతి తెలియజేశారు.

కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, మండల కార్యదర్శి ఆర్.సామేలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయుడు, మండల సహాయ కార్యదర్శులు తుపాకుల వెంకటేశ్వర్లు, మహేశ్వరమ్మ, పార్టీ సభ్యులు, లక్ష్మయ్య ఆంజనేయులు పార్టీ నేతలు, కార్యకర్తలు, తదతరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు

విశాలాంధ్ర-మిడుతూరు: ఆత్మకూరు నుండి కర్నూలుకి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై జగన్ మోహన్ తెలిపారు. ఆదివారం ఉదయం మండల కేంద్రమైన మిడుతూరులోని బ్రహ్మంగారి మఠం వద్ద బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 51 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ద్విచక్రవాహనాలు ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-రుద్రవరం: ద్విచక్రవాహనాలు ఢీ కొన్న ఘటన మండల పరిధిలోని ఆర్.నాగులవరం గ్రామ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు వెల్దుర్తి మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన మనోజ్ అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై ఆలమూరు గ్రామంలోని తమ బంధువులను చూడటానికి వెళ్తుండగా నరసాపురం వైపు నుంచి వస్తున్న గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంతో ఢీకొట్టడంతో అతనికి తీవ్రగాయాలు అయ్యాయన్నారు. దీంతో అతడిని రుద్రవరం 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

దాడికి పాల్పడిన ఏడుగురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండల పరిధిలోని బెలుం సింగవరంలో ఇరువురిపై దాడికి పాల్పడిన ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ గోపీనాథ్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఈనెల 8న గ్రామానికి చెందిన హరికృష్ణ అతని భార్య తిరుపతమ్మపై దాడి చేసిన శ్రీరాములు, వెంకటసుబ్బయ్య,శంకర్‌రెడ్డి, సురేంద్రలతోపాటు మరో ముగ్గురుపై కేసు నమోదు చేశామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ వారి వెంట తిరగవద్దంటూ ఇంటి వద్ద ఉన్న హరికృష్ణపై పైవారు కర్రలతో కొడుతుండగా అడ్డుకోపోయినా అతని భార్యపై కూడా దాడిచేసి గాయపరిచారన్నారు. గాయపడ్డ ఇరువురు కర్నూలు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారని, తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వార్డులో పర్యటించిన కౌన్సిలర్

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : మున్సిపాలిటీ 20వ వార్డుకౌన్సిలర్ హుస్సేన్‌భాష తనవార్డులో నెల కొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. రామలక్ష్మి కొట్టాల బూత్‌నెంబర్ 143లో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకుంటూ టీడీపీ సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిందో వాటికి సంబంధించిన అర్హులను గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డులో అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కార్యకర్తలు కుమ్మరి రాజశేఖర్, ఏసు, భాష తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో పింఛన్

విశాలాంధ్ర-బనగానపల్లె: మండల పరిధిలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన చాకలి పుల్లమ్మ కుమారుడైన మతిస్థిమితం లేని సుబ్బరాయుడుకి ప్రతినెల ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిర వారి సొంత నిధులతో జీవితాంతం పింఛను ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం సుబ్బరాయుడు తల్లి పుల్లమ్మకు బీసీ స్వగృహంలో ఇందిర రూ. 3 వేల పింఛను అందజేశారు.

ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య

విశాలాంధ్ర-నందికొట్కూరు: మండల పరిధిలోని తన స్వగ్రామమైనఅల్లూరులో ఆదివారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తజయసూర్య, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డిలు సంఘ పెద్దల ఆహ్వానం మేరకు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఆయనకు చర్చి సంఘ కాపరి ఐదేళ్ల కాలంలో నియోజకవర్గ ప్రజలకు మంచి చేస్తూ నియోజకవర్గంను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకుపోయేందుకు దేవుని ఆశీస్సులు నీకు మెండుగా ఉండాలని ఆశీర్వదించారు.చర్చి సంఘ పెద్దలు, గ్రామస్తులు ఎమ్మెల్యే జయసూర్య, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించారు.

టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి -ఎమ్మెల్యే గిత్త జయసూర్య

విశాలాంధ్ర-నందికొట్కూరు: తెలుగుదేశం ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వడ్డేమానులో మారెమ్మగుడి సమీపంలో గ్రామానికి మంచినీటి సరఫరా కొరకు నూతన బోరుకు ఎమ్మెల్యే జయసూర్య పూజచేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన తోనే రాష్ట్రాభివృద్ధి పదంలో ముందుకు పోవడం జరుగుతుందన్నారు.గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనం అయింద న్నారు. అందుకే వెసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. నియోజకవర్గంలో పార్టీలకతీతంగా గ్రామాలు అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పోతామన్నారు.ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, గ్రామ ముఖ్య టీడీపీ నాయకులు కట్టా సత్యనారాయణరెడ్డి, నాగేశ్వర్రెడ్డి,తలారి వెంకట రాముడు, దిలీప్ కుమార్ నాయుడు, విజెయుడు, ఇబ్రహీం, నవీన్‌రెడ్డి, వెంకటరాముడు, వెంకటస్వామి, శేఖర్, మహేశ్వర నాయుడు, మోక్షం, సతీష్, నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

మృతికి నివాళులర్పించిన మాజీ సర్పంచు

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణంలోని తెలుగు పేట కాలనీకి చెందిన బి.సి. కుటుంబ వీరాభిమాని అన్నదాసుల నాగార్జున (28) అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈవిషయం తెలుసుకున్న బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి.రాజారెడ్డి ఆదివారం ఉదయం వారి ఇంటికి చేరుకొని నాగార్జున భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి నాగార్జున కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.నాగార్జున కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం అని తెలిపారు. అనంతరం నాగార్జున కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

ఘనంగా ఎస్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నంద్యాలలో..

డోను లో..

ప్యాపిలిలో..

విశాలాంధ్ర-నంద్యాల: నంద్యాల్లో ఎస్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో సంఘ రూపకర్తలు ముగ్ధం మొయినుద్దీన్, వీణా విజయరామరాజు, రాఘవాచారిల సేవలను స్మరించుకోవడమైనది. వారి ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని, వారి అడుగుజాడల్లో పయనించాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుమౌలాలి,అజంబేగ్‌లు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కొరకై పాటు పడాలని, సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. అనంతరం నంద్యాల ప్రభుత్వ వైద్యశాల యందు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ సహాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్, నాయకులు జయప్రకాష్, జిల్లా సహాధ్యక్షులు నరసింహారావు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వీరప్ప, జిల్లా కౌన్సిలర్లు ఎల్.చంద్రశేఖర్, నాగరాజు, గంగుల శ్రీనివాస రెడ్డి, శివరామకృష్ణ, మండల బాధ్యులు శ్రీకాంత్ రెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలకు పతనం తప్పదు

విశాలాంధ్ర-డోన్ రూరల్: ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు పతనం కాక తప్పదని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ అన్నారు. 77 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా స్థానిక ఎస్టీయూ డోన్ ప్రాంతీయ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్ బాషా మాట్లాడుతూ ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం గద్దె దిగక తప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్లు మౌలాలి, శివ ప్రసాద్, సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి, నందప్ప, మండల ఎస్టీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్, విశ్వనాథ్, పరమేష్, రామ్మోహన్, రామదాసు, కిరణ్, వెంకటేష్ తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ప్యాపిలి: మండల ప్రాంతీయకార్యాలయంలో ఆదివారం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ యొక్క 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్యక్రమం మండల అధ్యక్షులు హాజీ మస్తాన్ వలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్ నాయక్, ఎస్టీయూ ఉపాధ్యాయ కన్వీనర చిన్నపరెడ్డి హాజరై పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎస్టీయూ నాయకులు కేక్ కట్ చేసి అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నాయకులు చంద్రమౌళి, కిరణ్ కుమార్, మద్దిలేటి, కార్యకర్తలు చంద్రబాబు,విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: స్థానిక ఎస్టీయూ ప్రాంతీయ 78వ ఆవిర్భవ

దినోత్సవ వేడుకలు ఆదివారం ఉపాధ్యక్షులు కె.వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. రాష్ట్ర మాజీ అదనపు ప్రధాన కార్యదర్శి, మాజీ ఉపాధ్యక్షులు జీవీఎస్.ప్రసాదరెడ్డి, వై వెంకట్రామి రెడ్డిలు పాల్గొన్నారు. కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టి.శ్రీనివాసులు, ఎం.వి.సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, పి.ఓబులేసు, కోవెలకుంట్ల, సంజామల, ఉయ్యాలవాడ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గిరీష్, రవీంద్రారెడ్డి, నాగేశ్వరయ్య, నారాయణరెడ్డి, మనోహర్, పాండురంగారెడ్డి, హుస్సేన్‌సాహెబ్, భాస్కర్‌రెడ్డి, రవికుమార్, ఆదిశేషగిరిరావు, సుబ్బారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బుడ్డ రాజన్నకు జననిరాజనం పట్టిన ఆత్మకూరు

విశాలాంధ్ర-ఆత్మకూర్ టౌన్ : ఆత్మకూరు పట్టణంలోని నంద్యాల టర్నింగ్ నుండి గౌడ్ సెంటర్ వరకు ఎమ్మెల్యే బుడ్డ రాజన్న..భారీ జనసంద్రంతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గౌడ్ సెంటరులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు నన్ను నమ్మి గెలిపించినందుకు వారికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు నన్ను నమ్మి ఎల్లవేళలా నావెంట ఉంటూ నావిజయానికి తోడ్పడిన కార్యకర్తలు, నాయకులను నేను ఎల్లవేళలా తోడుంటానన్నారు. అంతేకాకుండా రాష్ట్రానికి పట్టిన జగన్ అనే నరకాసుడుకి ప్రజలే తమ ఓటు అనే ఆయుధంతో ప్రతి పక్షంలో కూడా లేకుండా తరిమికొట్టారన్నారు. అలాగే నియోజకవర్గంలో ఉండే ప్రతిపక్ష ఎమ్మెల్యేకు సైతం సరైన గుణపాఠం చెప్పారన్నారు. నాయకుడు అనే వాడు ప్రజల సమస్యలు తీర్చేలా ఉండాలి కానీ, ప్రజలకు సమస్యలు అయి ఉండకూడదని తెలిపారు. అలా అయితే ప్రతిఫలం ఇలానే ఉంటుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నీతివంతమైన సంక్షేమ పాలనే కూటమి లక్ష్యం-ఇరిగెల

విశాలాంధ్ర-చాగలమర్రి: రాష్ట్ర ప్రజలకు నీతివంతమైన సంక్షేమ పాలనే కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన కన్వీనర్ ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. ఆదివారం చాగలమర్రిలోని పివిఎస్ దాబా వద్దా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పలికారన్నారు.గతంలో వైసీపీ ప్రభుత్వం రాక్షస పాలనను కొనసాగిచ్చిందన్నారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా లేకుండా ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం పాలన నీతి నిబద్ధతతో పరిపాలన సాగడంతో పాటు ప్రజా క్షేత్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే దిశగా పాలన సాగుతుందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు ఇప్పటి నుండే అడుగులు వేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎలాంటి అనుమానాలకు తావు ఇవ్వమన్నారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ నాయకులు ఏకపక్ష పాలన చేయడంతో ఓటమిపాలయ్యారన్నారు.అనంతరం ఇరిగెల సోదరులను జనసేన నాయకులు ఘనంగా సన్మానించారు.మహబూబ్‌బాషా, సుబ్బయ్య, అబ్దుల్ రసూల్, షాకీర్, బాబా, షరీఫ్, అబ్దుల్ ఖాదర్,హుసేన్, టీడీపీ నాయకులు ఖాజారసూల్ తదితరులు పాల్గొన్నారు

బాబు మంత్రివర్గంలో బీసీ జనార్దన్ రెడ్డికి ఛాన్స్

విశాలాంధ్ర-బనగానపల్లె: బీసీ జనార్దన్‌రెడ్డి బనగానపల్లె ఎమ్మెల్యేగా 2014, 2024 రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019లో వైసీపీ సునామీలో ఆయన ఓటమిని చవిచూశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 25,565 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది రెండోసారి శాసనసభలో అడుగు పెట్టనున్నారు. 2010 సెప్టెంబర్ 15న ఆయన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరిన తర్వాత బనగానపల్లె నియోజకవర్గ పార్టీ ఇన్చార్జిగా పూర్తిబాధ్యతలు చేపట్టారు. చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న బీసీ జనార్దన్ రెడ్డికి పార్టీ అధిష్టానం నెల్లూరు, ఒంగోలు పార్లమెంటరీల ఇన్చార్జి బాధ్యతలు కూడా అప్పజెప్పారు. రాజకీయపరంగా ఏబాధ్యతలు అప్పజెప్పిన సమర్థవంతంగా నిర్వర్తించే నాయకుడిగా అధిష్టానం వద్ద గుర్తింపు ఉంది.నంద్యాల పార్లమెంటు లోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో అగ్రనేతగా బీసీ జనార్దన్ రెడ్డికి మంచి పేరుంది.నారా లోకేష్ ఉమ్మడి జిల్లాలో తలపెట్టిన యువగళం పాదయాత్రలో,బీసీ చురుగ్గా పాల్గొని భారీ బహిరంగ సభలను విజయవంతం చేశారు.కష్టపరిస్థితుల్లో కూడా నంద్యాల పార్లమెంటులోని అసెంబ్లీ స్థానాలు తన భుజానకెత్తుకొన్న నాయకుడిగా బీసీ జనార్దన్‌రెడ్డికి అధిష్టానం వద్ద మంచి గుర్తింపు ఉంది.ఇవన్నీ గుర్తించిన పార్టీ అధిష్టానం బీసీ జనార్దన్‌రెడ్డికి చంద్రబాబు మంత్రి వర్గంలో చోటు దక్కనుంది. బీసీ అంచలంచెలుగా ఎదిగి టీడీపీ అధిష్టానం వద్ద తనమార్కును చాటుకున్నారు. హైదరాబాద్ మహా నగరంలో బీసీ జనార్దన్ రెడ్డికి పేరు మోసిన ప్రముఖ వ్యాపారవేత్తగా మంచి పేరుంది. 2024 లో ఏపీ రాష్ట్రంలో టీడీపీ భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంతో చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో మంత్రి పదవి తప్పకుండా దక్కనుంది. అంతేకాకుండా బీసీ జనార్దన్‌రెడ్డికి ఉమ్మడి జిల్లాల్లో పలు బలమైన రాజకీయ కుటుంబాలతో (మాజీ ఎమ్మెల్యేలు బిజ్జం పార్థసారధిరెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి మరి కొంతమంది నాయకులు) బంధు వర్గం ఉంది.ఏది ఏమైనా మొట్టమొదటిసారిగా బనగానపల్లె నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కనుంది.మినిస్టర్ బీసీ జనార్దన్ రెడ్డి గా త్వరలోనే తన సొంత నియోజకవర్గంలో మంత్రిగా అడుగుపెట్టనున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.

మండలంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు

భయాందోళనలో వైసీపీ క్యాడర్

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: సార్వత్రిక ఎన్నికలఫలితాల అనంతరం గ్రామాల్లో ఉద్రిక్తలు పెరుగుతున్నాయి. ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయ డంకా మోగించడంతో వైసీపీ నాయకులు కార్యకర్తల్లో భయాందోళనలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే వైసీపీ కార్యకర్తలపై దాడులు జరుగుతుండడంతో మరింతగా భయాందోళనకు గురవుతున్నారు. బెలుంసింగవరం, కొలిమిగుండ్ల గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలు దాడులకు గురై గాయపద్దారు. బెలుం సింగవరంలో టీడీపీ దాడుల్లో భార్యాభర్త గాయపడడంతో ఇరువురు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాణ స్వీకారం పూర్తి కాకమునుపే దాడులు జరుగుతుండడంతో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మరేన్ని దాడులకు గురవుతామోనని వైసీపీ కేడర్లో భయాందోళన నెలకొంది. పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేని సందిగ్ధతలో పడ్డారు.నాలుగు రోజులుగా మండల వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఎటువైపు తీసుకెళ్తాయో అర్థం కాని పరిస్థితి.

ఎమ్మెల్యే ఫరూక్‌ను సత్కరించిన దివ్యాంగుల సంక్షేమ సంఘం

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన ఫరూక్‌ను నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎంపీ వి రమణయ్య, లీగల్ అడ్వైజర్ రామచంద్రరావు, గౌరవ సలహాదారు ఎ.వి‌ఆర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు వెంకట్రావు, కోశాధికారి చలపతి, పట్టణ ఇన్చార్జ్ మధుబాబు, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు, కార్యవర్గ సభ్యులు కళ్యాణి, వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టో జనగళంలో ఇచ్చిన హామీ మేరకు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ఫరూక్ స్పందిస్తూ తప్పనిసరిగా కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలన్నింటిని నిలబెట్టుకుంటుందన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు

విశాలాంధ్ర-మిడుతూరు : ఎమ్మెల్యే గిత్త జయసూర్యను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు భారీసంఖ్యలో రావడంతో అల్లూరులోని నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి స్వగృహం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఇరిగేషన్ డీఈ ప్రసాద్, ఎల్‌బిసి రిటైర్డ్ డెవలప్మెంట్ అధికారి మాధవరం యేసు రత్నంలు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మాండ్ర శివానంద రెడ్డిలను పూలమాలవేసి దృశ్యాలువతో ఘనంగా సన్మానించారు. అంతేకాక నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా, నందికొట్కూరు, మిడుతూరు, పగిడ్యాల, కొత్తపల్లి ,పాములపాడు తదితర మండలాలకు చెందిన రెవెన్యూ, ఎన్‌ఆర్‌ఈజీఎస్, వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్,వెలుగు శాఖలకు సంబంధించిన అధికారులు ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన నూతన ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి లకు పుష్పగుచ్చం అందజేసి పూలమాలవేసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాణ్యం శాసనసభ సభ్యురాలు గౌరు చరిత వెంకట్ రెడ్డి దంపతులను ఇరిగేషన్ డీఈ నెత్తి కొప్పుల ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

విద్యాభివృద్ధికి పాటుపడుతాం మాజీ సర్పంచు

విశాలాంధ్ర-బనగానపల్లె: విద్యాభివృద్ధికి పాటుపడతామని మాజీ సర్పంచు బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా బీసీ రాజారెడ్డి సోదరుడు బీసీ జనార్దన్‌రెడ్డి గెలవడంతో మండల విద్యాధికారి స్వరూప, సిఆర్‌పిలు రాజారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ విద్యకు సంబంధించిన సమస్యలుంటే తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అహోబిలంలో ప్రహ్లాదవరద దిగుడుబావి పరిశుభ్రత

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : అహోబిలంలో జలమందిర సేవకార్యక్రమం నిర్వహించారు. జల సంరక్షణ చర్యలలో భాగంగా అహోబిలం దేవస్థానం సహకారంతో, ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (ఇంటాక్) వారు నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో భాగంగా కొన్ని వందల సంవత్సరాలుగా విస్మరించబడి, పాడుబడిన ప్రహ్లాదవరద దిగుడు బావిని పూడిక తీసి శుభ్రపరిచారు. శివకుమార్ రెడ్డి మరియు కిడాంబి సేతు రామన్‌ల ఆధ్వర్యంలో మన ఊరు-మన గుడి ..మన బాధ్యత కార్యకర్తలు అలాగే నంద్యాలకు చెందిన ఏ.వి.ఆర్. అండ్ ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు స్వచ్చందంగా పాల్గొన్నారు. భజనలు, సంకీర్తనాలతో కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాల్గొని దిగుడు బావిని పూర్తిగా శుభ్రపరిచారు.

అక్షర యోధుడు రామోజీ రావుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : ఈనాడు అధినేత రామోజీరావు అక్షర యోధుడిగా పేరుపొందారని పాత్రికేయులు తెలిపారు. రామోజీరావు ఆకస్మిక మరణం చెందడంతో పట్టణంలో అతిథి గృహంలో ఏపీడబ్ల్యూజే పాత్రికేయుల ఆధ్వర్యంలో రామోజీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రముఖ మీడియా దిగ్గజం రామోజీరావు అని పేర్కొన్నారు. పాత్రికేయులు నరేష్ రెడ్డి, హరీష్ కుమార్, సైపుద్దీన్, జలంధర్, చంద్ర, శీను, కృష్ణ, మురళీ,వాహిద్, శ్రీను, ఈశ్వర్,రవి,రఘురాముడు, శ్యామ్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

www.visalaandhra.com

నీట్ ఫలితాలపై విచారణ జరిపించాలి- ఏఐఎస్ఎఫ్ నేతల డిమాండ్

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలలపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డి.సోమన్న, ఎస్.షాబీర్ భాషలు డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం అందులో ఆ ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటంకి సంబంధించిన వారు కావడం అనేక అనుమానాలు కలిగిస్తున్నదని తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షని రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది ప్రతిభ కలిగిన విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారన్నారు. విద్యా సంవత్సరం ఎన్టిఏ విడుదల చేసిన పరీక్షా ఫలితాలపై, పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్,నగర నాయకులు అభి,మహేంద్ర, సూరి,షఫీ,వీరేష్,కళ్యాణ్, హరీష్‌లు పాల్గొన్నారు.

కూటమిలో మొదలైన అంతర్గత కుమ్ములాట

విశాలాంధ్ర-ఆదోనిటౌన్: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్య పార్టీలైన తెదేపా, జనసేన, బిజెపిలకు ప్రజలు అఖండ మెజార్టీతో గెలుపునిచ్చారు. ఆదోని స్థానాన్ని బిజెపి కైవసం చేసుకోవడంతో ప్రజలు మార్పు కోరుకున్నారన్న మాటలు పట్టణంలో బలంగా వినిపించాయి. ఇదిలా ఉంటే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన డా.పార్థసారథి ఇంకా ప్రమాణస్వీకారం కూడా చేయకుండానే "కూటమిలో అంతర్గత కుమ్ములాటలు మొదలయ్యా యన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందే రెండు వర్గాలుగా చీలిపోయిన తెదేపా ఒక వర్గంపై మరొక వర్గం విలేకరుల సమావేశాలు పెట్టి మరీ ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను మారుస్తామని కొందరు ప్రజల్లోకి తప్పుడు సంకేతాలను పంపుతున్నారని, అక్రమ ఇసుక రవాణా, క్రికెట్ బెట్టింగ్, మట్కా వ్యాపారం కోసం మరికొందరు పోటీ పడుతున్నారని ఒకరు విమర్శిస్తే, అసలు నీకు పార్టీలో సభ్యత్వం ఉందా అధికారులను మారుస్తామని నీకెవరు చెప్పారని మరొకరు విమర్శిస్తున్నారు.ఎన్నికల్లో గెలుపొంది ఆదోనిని అభివృద్ధి చేయాలనే పట్టుదలతో ఎలాగైనా మంత్రి పదవి సాధించాలని తనకున్న పలుకుబడితో పై స్థాయి నాయకులతో చర్చించేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తుంటే స్థానిక నాయకులు మాత్రం ఒకరిపై మరొకరు బురద చల్లుకుంటూ ప్రజల్లో ఆందోళన రేకెత్తిస్తున్నారు. డా.పార్థసారథి స్థానికేతరుడని ప్రతిపక్షాలు బలంగా ప్రచారం చేసినప్పటికీ, కొందరు సొంత పార్టీ నాయకుల అండదండలు ఆయనకు లభించనప్పటికీ ఆదోని ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్న ప్రజల నాడిని పట్టుకున్న పార్థసారథి ముక్కోవని దీక్షతో ఎక్కడా వెనకడుగు వేయకుండా తన వాగ్ధాటితో విమర్శనాస్త్రాలు సంధిస్తూ ప్రజల్లో విశ్వాసం కల్పించారు. ఇంతటి విజయాన్ని ఇచ్చిన ప్రజలకు ఏదైనా చేయాలనే తపనలో ఎమ్మెల్యే ఉంటే కొందరు నాయకుల ప్రవర్తనతో కుమ్ములాట మొదలైంది.ఆదోనిని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

కర్నూలులో బస్సు ఢీకొని వైద్యవిద్యార్థి మృతి

విశాలాంధ్ర-కర్నూలు: కర్నూలు వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్న తేజేశ్వర్‌రెడ్డి ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రొళ్ల మండలం పిల్లి గుండ్లపల్లికి చెందిన తేజేశ్వర్ రెడ్డిగా గుర్తించారు.ఆదివారం ఉదయం వైద్య కళాశాలలోని రీడింగ్ రూమ్‌లో చదువుకొని ద్విచక్ర వాహనపై హాస్టల్ కి వెళ్తుండగా బుదవార పేట పెట్రోల్ బంక్ సమీపంలో వెనుక నుంచి నందికొట్కూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొంది.ఈ ప్రమాదంలో తేజేశ్వర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు.

చైర్ పర్సన్ పదవికి భాగ్యమ్మ రాజీనామా

విశాలాంధ్ర-పెద్దకడబూరు : సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడంతో పెద్దకడబూరు గ్రామానికి చెందిన భా గమ్మ తన ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్ పర్సన్ పదవికి ఆదివారం రాజీనా మా చేశారు. ఇందుకు సంబంధించిన రాజీనామా పత్రాన్ని పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ప్రధాన కార్యదర్శికి పంపారు. ఇంతవరకు తనకు సహకరిం చిన వారందరికీ భాగ్యమ్మ ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు.

జెఈఈ అడ్వాన్స్ ఫలితాలోష్ణు శ్రీ చైతన్య విజయ పరంపర

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : జెఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో కర్నూలు శ్రీ చైతన్య విద్యార్థులు ఆలిండియా స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారని ఏజీఎం మురళీ కృష్ణ చెప్పారు. కె.హర్షవర్ధన్ ఆలిండియా స్థాయిలో 42, కె.శివనారాయణ 51, పి.ప్రనీత్‌రెడ్డి 34, డి.నోయల్‌నయ్ 1,538, ఎ.దీపక్ కుమార్ 6938, బి. సుజిత్ కుమార్ 7,609, పి.ఉమాలికేశ్ 15,678వ ర్యాంకులుసాధించారన్నారు. దేశంలో ఇంజ నీరింగ్లో ప్రతిష్టాత్మకమైన ఐ.ఐ.టి., ఎన్.ఐ.టి., ఐ.ఐ.ఐ.టి. మరియు జి.ఎఫ్.టి.ఐ. లాంటి విద్యాసంస్థలలో చాలా మంది విద్యార్థులు ఎంపిక కాగలరని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఏజీఎం మురళీకృష్ణ , డీన్ సరళ, డీన్ బాలాజీలు అభినందించారు.

టీడీపీ గూటికి చేరిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర- కల్లూరు: వైసీపీకి చెందిన యువకులు తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ మేరకు ఆదివారం కల్లూరు అర్బన్ వీకర్ సెక్షన్ కాలనీలోని నరసింహ, వాసు మాభాషా, అనిల్ తో పాటు 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపి నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ సమక్షంలో టీడీపిలో చేరారు వారికి పార్వతమ్మ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి ఎలాంటి గొడవలు లేకుండా అందరూ సోదర భావంతో కలిసి కట్టుగా ఉండి మన కాలనిలోని సమస్యలను పరిష్కరించుకుందామని వారికి దిశ నిదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దుకాణం దగ్ధం

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని కనకదిన్నె గ్రామంలోవిద్యుదాఘాతంతో దుకాణం పూర్తిగా దగ్ధమైంది. గ్రామానికి చెందిన చాముండేశ్వరి చిరువ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుండగా, ఆదివారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దుకాణంలో నుండి మంటలు రావడం జరిగింది. గ్రామస్తులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడం జరిగింది. వ్యాపార దుకాణంలోని రూ.50వేల నగదుతో పాటు, వస్తువులు, సరుకులు పూర్తిగా కాలిపోవడంతో రూ.2లక్షలు నష్టం జరిగినట్లు బాధిత మహిళ వాపోయారు.

బొమ్మిరెడ్డిపల్లెలో టీడీపీ కార్యకర్త దారుణహత్య

విశాలాంధ్ర- వెల్దుర్తి: మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లెలో తెదేపా కార్యకర్త గిరినాథ్ చౌదరి దారుణ హత్యకు గురయ్యారు. ఇంటికి వెళ్తున్న క్రమంలో గ్రామానికి చెందిన వైసీపీ వర్గీయులు పాత కక్షలు మనసులో ఉంచుకొని కొడవళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో గిరినాథ్ చౌదరికి తీవ్రంగా గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కర్నూలు హాస్పిటల్‌కు తరలించే మార్గంలో చనిపోయినట్లు ఇతని సోదరుడు కళ్యాణ్ కూడా గాయాలు కావడంతో కర్నూలుకి తరలించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌కు సమాచారం వెళ్లడంతో గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

జేఈఈ అడ్వాన్స్ లో మెరిసిన కర్నూలు ఆణిముత్యం

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో కర్నూలుకు చెందిన ఆలిండియాలో ఎస్టీ కేటగిరిలో 231 ర్యాంకు సాధించి కర్నూలు కే గర్వ కారణంగా నిలిచింది. కర్నూలు సర్వజన వైద్యశాలలో ఫార్మసిస్ట్‌గా పని చేస్తున్న రాజేష్ నాయక్ కుమార్తె మాల్యా హాసిని నాయక్ ఆల్ ఇండియా లెవెల్లో 231 ర్యాంకు సాధించి తన సత్తాను చాటుకుంది. మొదటి నుంచి కూడా మద్రాస్ ఐఐటిలో సీటు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న హాసిని తన నిరంతర కృషితో అనుకున్న లక్ష్యాన్ని సాధించింది. ఇంతటితో తన లక్ష్యం ఆగదని భవిష్యత్తులో డిగ్రీ తర్వాత సివిల్స్ లో ర్యాంకు సాధించి దేశ ప్రజలకు సేవలు అందించడమే తన లక్ష్యమని భారత రాజ్యాంగాన్ని అనుసరించి భారత ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క పథకాన్ని సామాన్య అందజేయడమే లక్ష్యంగా పని చేస్తానని హాసిని చెప్పారు. ఒక గిరిజన బిడ్డగా చిన్న వయసులోనే దేశానికి పనిచేయాలి, దేశ హితం కోసం పని చేయాలనుకోవడం మారుతున్న భారతావనికి నిదర్శనం అని హాసినిని అభినందించిన వారు అంటున్నారు. హాసిని అభినందన కార్యక్రమంలో గిరిజన సంఘాల నేతలు లక్ష్మి నారాయణ, రవి, బీసీ సంఘం నేతలు సీనప్ప, శివ జర్నలిస్ట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో మెరిసిన నారాయణ విద్యార్థులు

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : జే ఈఈ అడ్వాన్స్‌డ్‌ఫలితాల్లో నారా యణ విద్యా ర్థులు జయకేతనం ఎగురవేశారు. ఎన్టీయే విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలలో కర్నూలు నారాయణ కళాశాల నుండి ఆయా క్యాటగిరి లో జి.త్రిష 176, జి.సర్వజిత్ 251, షాహెన్‌అఖాన్ 278, సాకేత్ సాయి మణి కంఠ 1237, టి. శ్రీహిత 1247, ఎమ్. రాజశేఖర్ 1277, ఎమ్.లాస్య 1801 ర్యాంకులు సాధించినట్లు కళాశాల డీజీఎం టి.గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆది వారం నారాయణ కళాశాలలో జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 లోపు ముగ్గురు, 2,000 లోపు 7 మంది, 5,000 లోపు 15 మందికి ర్యాంకులు సాధించారని చెప్పారు. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో షాహెర్‌అలిఖాన్ 2797 ర్యాంకు, ఎస్. సాకేత్ రామ్ 3414 ర్యాంకు, బి. వేదవ్యాస్ 3966 ర్యాంకు, ఎమ్. లాస్య 8413 ర్యాంకు,సాకేత్ సాయి మణికంఠ 9635 ర్యాంకు, జి. సర్వజిత్ 10010 ర్యాంకు, ఎమ్.థానుజ్ సాయి 11090%శీస్త్ర శీవి% , టి.ప్రణిత 17920 ర్యాంకు, ఎ. జశ్వంత్ 20865 ర్యాంకు, బి.గౌతమ్ సాయి 21454 ర్యాంకు, జి.యోగానంద్ 21890 ర్యాంకు, జి. త్రిష 23443 ర్యాంకు, ఆర్.సాయి అభినయ్ 20041ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారన్నారు.ఓపెన్ కేటగిరిలో 5000 లోపు ముగ్గురు, 10,000 లోపు 5 మంది, 20,000 లోపు 8 మంది, 25,000 లోపు 13 మంది సాధించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు ఆంజనేయ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ వేణు గోపాల్ రెడ్డి, జయరామి రెడ్డి, సాంబ శివా రెడ్డి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్టీయూ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

ఎమ్మిగనూరులో..

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : స్థానిక సలాం ఖాన్ ఎస్టీయూ భవనం నందు

ఆ సంఘం కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 78వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి జండా ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టికె జనార్ధన్, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు సుంకన్న, రాష్ట్ర పూర్వ కార్యదర్శి షఫీ, సిటీ యూనిట్ రాముడు లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయూ హైదరాబాద్ సంస్థానంలో ఉపాధ్యాయుల కడగండ్లను గూర్చి ఫయామ్ అనే దినపత్రికలో ఎత్తిచూపుతూ బానిస సంఖ్యలను బద్దలు కొట్టాలని ఉపాధ్యాయులకు పయం సంపాదకులు కాజీ అబ్దుల్ గఫార్ పిలుపు నిచ్చిన నేపథ్యంలో 1946న మద్దుం మొహియుద్దీన్ ఇంట్లో ఉపాధ్యాయులు సమావేశమై హైదరాబాద్ స్టేట్ టీచర్స్ యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు వీణా విజయ రామ రాజు , వి.పి. రాఘవాచారి,వి రామమూర్తిలు నీతి, నిజాయితీ ,నిబద్ధత, క్రమశిక్షణతో వారి జీవితాలను త్యాగం చేస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పురోభివృద్ధికి పాటుపడినారని చెప్పారు. పే రివిజన్ కమిషన్ ఏర్పాటు ,అప్రెంటి షిప్ రద్దు వంటి ఎన్నో సౌలభ్యాలు ఎస్టీయూ పోరాటాల ఫలితమే అన్నారు.నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ నిరంతరం విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తుందన్నారు.ఇటీవలనే కర్నూలు జిల్లాలో 75వ వసంతాల వజ్రోత్సవ వేడుకలను ఘనంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా జరుపుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో సంఘ నిర్మాణం కోసం పటిష్టత కోసం విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం నాయకులుగా మన మందరం త్యాగాలకు సిద్ధం

కావాలన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టబోయే నూతన ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ ,కార్మిక, పెన్షనర్ల సమస్యలు పాత పెన్షన్ అమలు చేయాలని,ప్రాథమిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన జీవో నెంబర్ 117 రద్దు చేయాలని, నిత్యవసర ధరలు పెరుగుతున్న కారణంగా 30% మధ్యంతర భృతిని వెంటనే మంజూరు చేయాలని, జీరో సర్వీస్ తో ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు చేపట్టాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, ఏకీకృత సర్వీస్ నిబంధనలను సాధించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎం టి ఎస్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

అమ్మ అందుల పాఠశాల విద్యార్థులకు నిత్యవసర సరుకులు, పండ్లు పంపిణీ: ఎస్టీయూ 78వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని రాయలసీమ యూనివర్సిటీ దగ్గర పసుపులరోడ్డులోని అమ్మ అందుల పాఠశాలలోని ఇంటర్, డిగ్రీ, పీజీ ,బీఈడీ చదువుతున్న విద్యార్థులకు 25 కేజీల సోనమసూరి బియ్యం, కందిపప్పు, నూనె, పసుపు, కారం, కూరగాయలు, అరటి పళ్ళ తో పాటు వారి ఖర్చుల నిమిత్తం రు.2 వేల నగదును వారికి అందజేశారు.సీనియర్ నాయకులు మహమ్మద్ షఫీ, శేఖర్, సుధీర్, పాలయ్య, రాముడు, సురేష్, గోవింద నాయక్, గోవిందు, మిన్నెల, హనుమంతరెడ్డి, దేవదాసు, మాదన్న, మల్లికార్జున, నాగరాజు, బాలకృష్ణ, మూర్తిజావలి, చిన్నహనుమంతు, నాగేశ్వరరావు, జాకీర్, ముదసిర్ అహమ్మద్ హజ్రత్‌అలీ, మహేష్ ,ధనుంజయ, శ్రీధర్, ఏల్ల నాగరాజులు పాల్గొన్నారు.

ఉద్యమాల ఫలితమే ప్రస్తుత సౌలభ్యాలు

ఎమ్మిగనూరు: 77 ఏళ్ల ఉద్యమ చరిత్ర కలిగి అనేక ఆందోళనలు, ప్రాతినిధ్యాలు చేసిన ఫలితమే నేడు అనుభవిస్తున్న సౌలభ్యాలని ఎస్టీయు రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు తెలిపారు.ఎమ్మిగనూరు లోని ఎస్టీయూ తాలూకా కార్యాలయంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం శ్రీ అడివన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు ఎస్టీయూ పతాకాన్ని ఎగురవేసి సంఘ ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్టీయూరాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి %ఎ%.తిమ్మన్న మాట్లాడుతూ 1958లో చేసిన మహా ప్రదర్శన ద్వారా మొదటి పీఆర్సీ సాధించుకున్నామని, 1963 లో పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్, రీ గ్రూపింగ్ స్కేలు తదితర సౌలభ్యాలు, 1997లో వేలాదిమంది మహిళా టీచర్లతో "చైతన్య కేతనం" పేరుతో మహిళా సదస్సు నిర్వహించి మహిళా టీచర్లకు ఐదు రోజుల ప్రత్యేక సెలవు సాధించిన ఘనత ఎస్టీయూ మహిళా విభాగానికి దక్కింది అన్నారు. 2011 సెప్టెంబర్ లో అప్రెంటిస్ రద్దు కొరకు లక్ష వినతి పత్రాలు సమర్పించి ఇందిరా పార్కు వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన ఎస్టియు నాయకుల పోరాటానికి ప్రభుత్వం స్పందించి దిగివచ్చి అప్రెంటిస్ రద్దు చేసిందని

తెలియజేశారు ఈ ఘనత సాధించడంలో ఎస్టియు ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు.ఉద్యమ నాయకుల త్యాగనిరతిని కొనియాడుతూ ఇప్పటి తరం నాయకులు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వ బడులను పరిరక్షించుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్స్ బాబయ్య, అడివన్న, ఎల్లప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగభూషణం, తిమ్మరాజు, నాగరాజు, రామచంద్ర సీనియర్ నాయకులు కోటప్ప, మల్లప్ప, నాగరాజు, లక్ష్మన్న, వెంకటరాముడు, చంద్రశేఖర్, భాస్కర్, సిద్ధ లింగమూర్తి, ఈరన్న, నాగేశ్వరరావు, వెంకటేశులు, ఎల్లప్ప, వెంకటేశ్వర్ రెడ్డి, ఉరుకుంద చారి, నీలకంఠ, కేశవయ్య, భాగ్యరాజు, మల్లికార్జున, వివిధ మండల నాయకులు సురేష్ ,శేఖర్, ఏసేపు, శంకర్, రాముడు, మహబూబ్ బాషా, శీలప్ప, చిన్న తిమ్మన్న, లక్ష్మన్, నాయక్, రంగన్న, రంగస్వామి, గురుసాగర్, దరగయ్య, ఆనంద్, దామోదర్, రామకృష్ణ, ప్రేమ్ కుమార్, శ్రీనివాసులు, నారాయణరెడ్డి లతోపాటు అనేకమంది ఎస్టియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదోని రూరల్: నిరంతరం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలు పెరగని పోరాటాలు చేస్తున్న మొనగాడి ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ 78వ ఆవిర్భావ దినోత్సవం ఆదోని రీజినల్ నాయకుల ఆధ్వర్యంలో మునిసిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా నాయకులు నాగేంద్రప్ప అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్టీయూ రాష్ట్ర మజీ ప్రధాన కార్యదర్శి తిమ్మన్న,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు రమేష్ నాయుడు హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు లోక్య నాయక్, వీరచంద్ర యాదవ్, రవి, భీమరాజ్, శ్రీనివాసులు, తిమ్మప్ప, అయ్యప్ప, హనుమన్న, నారాయణ, జ్యోతిమూర్తి, ప్రసాద్, ఉరుకుందప్ప, రాముడు, శ్రీనివాసులు, కాశీ విశ్వనాథ్, జంబులయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి సమష్టి కృషితోనే హామీలు అమలు పరుస్తాం-జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మల్లప్ప

విశాలాంధ్ర-ఆదోని రూరల్: రాష్ట్రంలోనైనా, నియోజకవర్గంలోనైనా కూటమి సమిష్టితోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరుస్తామని జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి మల్లప్ప తెలియజేశారు.ఆదివారం జెఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు,అవమానాలు సహించి ప్రజా శ్రేయస్సు కోరే నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం,అడుగుజాడల్లో నడుస్తామన్నారు.ఆదోనిలో ప్రజలు దుర్మార్గపు పాలనను గ్రహిస్తూ భయపడుతూన్నట్లు నటిస్తూ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి గెలిపించారన్నారు.టిడిపి సీనియర్ నాయకులు రామచంద్రప్ప శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశాన్ని దృష్టిలో ఉంచుకొని మల్లప్ప మాట్లాడారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడుతో కలిసి పలు విషయాలపై చర్చించినట్లు తెలియజేశారు.మీనాక్షి నాయుడు చర్చించగా గ్రామాల్లో వార్డులలో ఏ ఒక కార్యక్రమానికి సంబంధించి కార్యకర్తలకు హామీ ఇవ్వలేదని,టిడిపి, బిజెపి,జెఎస్పి కూటమి నాయకులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు మల్లప్ప మీడియా దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు అపోహాలు నమ్మవద్దని, కూటమిలో భాగంగా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశలో కూటమి అంతిమ లక్ష్యమన్నారు.పార్టీలలో చిన్నచిన్న తడబట్లు,పొరపాట్లు జరగడం సహజమేనని,వాటిని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత ఆయా పార్టీ నాయకులపై ఉంటుందన్నారు.వైసిపి వైఫల్యం,నిర్లక్ష్యం,దౌర్జన్యం వంటి వాటిని చెయ్యబోమన్నారు.వైసీపీలో అందరూ చెడ్డవాళ్ళని చెప్పబోమని, కొందరు మాత్రమే చెడ్డవాళ్ళుగా నిలుస్తారన్నారు.కూటమి నాయకులు వారి వారి ఇన్చార్జిల దృష్టికి పలు విషయాలు తీసుకొస్తున్నారని, ఫలానా పార్టీలో వైసిపి నాయకులు చేరుతారని,మా పరిస్థితి ఏంటని చెపుతున్నట్లు తెలియజేశారు. పార్టీ జెండాను మోసి గెలుపుకు కృషి చేసిన ప్రతి నాయకుడిని,కార్యకర్తను అండగా నిలవడం జరుగుతుందని,ఎవరు కూడా అధైర్య పడవద్దని,రాజకీయ పార్టీలకు ఏ పార్టీ నాయకులు వచ్చినా, కార్యకర్తలు వచ్చినా సాదరంగా ఆహ్వానించడం జరుగుతుందన్నారు. వైసీపీ పార్టీ నాయకులు గాను కార్యకర్తలుగాను భావించకుండా ఆదోని ప్రజలు గానే పరిగణలోకి తీసుకుంటామన్నారు. కూటమిలో గెలిచిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కి ఆదోని అభివృద్ధి పట్ల పక్క ప్రణాళికతో ఉన్నారని, ప్రజలు నమ్మే అత్యధిక మెజార్టీతో గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయబోమని చెప్పినట్లు గుర్తు చేశారు.సమావేశంలో రవి వర్మ,రాజశేఖర్,చంద్రశేఖర్,రాజేశ్వరి,శీన,పులి రాజు తదితరులు ఉన్నారు.

పార్థసారథికి మంత్రి పదవి ఇస్తేనే ఆదోని అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-ఆదోని రూరల్: ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం పశ్చిమ ప్రాంతమైన ఆదోని నియోజకవర్గం అభివృద్ధిలో అత్యంత వెనుకబడి ఉందని,ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కూటమిలో భాగంగా బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధికి క్యాబినెట్లో మంత్రి పదవి చోటు దక్కించే విధంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏసీ శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో ఆయన మాట్లాడారు.ముందుగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత రామోజీరావు మీడియా,సినీ రంగానికి వన్నెతెచ్చిన ఘనత ఆయనకి దక్కిందని,పలు విషయాలు నెమరీ వేసుకుంటూ కొనియాడారు.అనంతరం అయన మాట్లాడుతూ భారతదేశంలో మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నరేంద్ర మోడీ డైనమిక్ లీడర్ అన్నారు. దేశంలో పలు రకాలుగా పేదరికాన్ని పారతోలి ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెట్టిన ఘనత దక్కిందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి నారా చంద్రబాబు నాయుడు అవసరం ఎంతైనా ఉందని, విభజన అనంతరం నష్టపోయిన ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించి నిధులు,నియమాలు,నీళ్ళ అవసరమైన మేరకు ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆంధ్ర రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం విధ్వంసా,కశ్య పూర్వమైన పాలనను సాగించిందని గోరాతి ఘోరంగా వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు పరాజయం చేసిన విషయం ఆయన గుర్తు చేశారు.ఆంధ్ర రాష్ట్రంలో కూటమికి 164 శాసనసభ సీట్లు,21 పార్లమెంట్ సీట్లను ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి విస్మరించమని చెప్పుకొచ్చారు.ఆదోని నియోజకవర్గం గతంలో రెండవ ముంబాయిగా పేరుగాంచిందని,ప్రాంతంలో ఇప్పటివరకు ఏ ఒక్క పార్టీ కూడా మంత్రి పదవి ఇవ్వలేదని,అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మంత్రి పదవి కేటాయించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.పక్కనే వెళుతున్న ఎల్ఎల్సి కెనాల్ వల్ల తాగు, సాగునీరు అందడం లేదని,ప్రాజెక్టులు ఏర్పాటు చేసి సంపూర్ణమైన నీటి సదుపాయం కల్పించి ఆదోని అభివృద్ధికి పరిశ్రమలు తీసుకువచ్చే పరిస్థితులు తీసుకురావాలన్నారు. ఆదోని నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గెలుపు కోసం మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేశాము కాబట్టే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగిందని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో దౌర్జన్య,దందా,భూకబ్జా రాజకీయాలు అంతమందించేందుకే కూటమిని నమ్మి ఎమ్మెల్యేను గెలిపించడం జరిగిందని, ప్రజలు నీతవంతమైన పాలన కోరుతున్నారన్నారు. ఈనెల 12న జన్మించిన దినోత్సవా కార్యక్రమాన్ని జరుపుకోవడం లేదని, ఇదే 12న నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా అమరావతికి వెళుతున్నట్లు తెలియజేశారు. తన జన్మదినం రోజు నాలుగవసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని అదృష్టంగా భావిస్తూ,చిరుస్థాయిగా జ్ఞాపకర్తగంగా నిలిచిపోతుందన్నారు. తన అభిమానులు సేవా కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బద్రి స్వామి, షేక్షావలి,మంజు గ్రామస్థాయి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

రామోజీరావు జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర-పత్తికొండ: రామోజీరావు జీవితం జర్నలిస్టులకు ఆదర్శనీయమని ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు ఎం.సాలురంగడు పేర్కొ న్నారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆది వారం స్థానిక రీడింగ్ రూమ్ ఆవరణంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా, మీడియా రంగాలలో రామోజీరావు చేసిన సేవలు మరువలేనివన్నారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూ జే నాయకులు మంజునాథ్, లక్ష్మీనారాయణ, చిన్న గిడ్డయ్య,హనుమంతు, రాజగోపాల్, తాజుద్దీన్, రాజశేఖర్, షేక్షావలి, అశోక్ తేజ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ దేశానికి అవసరం

విశాలాంధ్ర-హొళగుంద : దేశ ప్రధానిగా మూడోసారి ఆదివారం ప్రమాణం స్వీకారం చేశారు. మోదీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల బిజెపి, టిడిపి, జనసేన నాయకుల ఆధ్వర్యంలో భారీగా బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అలాగే స్వీట్లు పంపిణీ చేశారు బస్టాండ్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని వేసి భారీ పూలహారం వేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతూ దేశ ప్రజలు బిజెపి ఎన్డీఏ కూటమికి బట్టలు పెట్టి నందుకు నరేంద్ర మోడీ ప్రజలకు ఎంతో అవసరమని కొనియాడారు. దేశంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయ డంక మోగించినందుకు ఎన్డీఏ కూటమి నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వందేమాతరం, భారత్ మాతాకీ జై, మోదీ చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టిడిపి నాయకులు బాగోడి రాము, ఆదం, మోయిన్, తిప్పన్న, వీరన్న, జై బసవ,వీరన్న గౌడ్, దిడ్డి తిక్క స్వామి బిజెపి నాయకులు చిదానంద, జక్కనాచారి, జనసేన నాయకులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 10, జూన్ 2024

పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వం

విశాలాంధ్ర-ప్యాపిలి: 1978-1979 కు సంబంధించిన ఆదివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో చదివిన పదో తరగతి విద్యార్థులు 45 సంవత్సరాల తర్వాత తాము చదువు కున్న పాఠశాలలో పూర్వ విద్యార్థులు కలిసి ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. చిన్ననాటి తాము చదువుకున్న బాల్యాన్ని గుర్తు చేసుకో ని తాము పాఠశాల లో తాము కూర్చున్న పదవ తరగతి గదిలో కూర్చుని తమ బాల్యాన్ని నెమరు వేసుకున్నారు. చిన్ననాటి మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తన్మయత్వం చెందారు.45 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం మంచి అనుభూతిని మిగిల్చిందని మిత్రులు ఒకరికొకరు తమ బాల్యము లో ఉపాధ్యాయులతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని తన్మ యత్వము చెందారు. తాము జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకోవడం చాలా అదృష్టంగా భావించామని వారు అన్నారు. ఆనాటి ఉపాధ్యాయులు చదువు చెప్పడం వల్ల మేము ప్రయోజకులుగా అయ్యామని వారన్నారు. ఆ తర్వాత జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో పదవ తరగతి ఫలితాలలో 564 మార్కులతో మొదటి స్థానం పొందిన రియాశ్రీ, 562 మార్కులతో ద్వితీయ స్థానం పొందిన అఖిల కు మరియు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 533 మార్కులతో ప్రథమ స్థానం పొందిన లిఖిత్ , ద్వితీయ స్థానం పొందిన చంద్రకాంత్ ఆచారిలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 45 మంది పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషిచేసిన ఖాజా హుస్సేన్,చిన్ని నాగరాజు, మహమ్మద్,శ్రీనివాసులు, ప్రభాకర్, రమణ , ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన 1983-84 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ

సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. కర్నూలు, కడప, అనంతపురం, హైదరాబాదు తదితర ప్రాంతాల్లో స్థిర పడిన 40 మంది పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు. 40 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థి ఎస్‌పి.మహబూబ్‌భాష మృతికి సం తాపం తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నరసింహులు, నరసింహం, సుబ్రమణ్యం, సుధాకర్, రాము, సుధాకర్, లక్ష్మణ్, మనోహర్‌రెడ్డి, ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.అపూర్వం..ఆ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆళ్లగడ్డ : పట్టణంలోని శ్రీ అంకాల్ రెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో 1987 - 1990 బీఎస్సీ చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. 34 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థుల ఆనందం మాటల్లో వర్ణించలేనిది. సుదీర్ఘకాలం తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అంత్రాక్షరిలో ఆనందముగా పాల్గొన్నారు. చిటీల్లో వచ్చిన ప్రకారం మిమిక్రీ, నృత్యము, పాటలు పాడి అందరికీ ఆనందాన్ని పంచారు. కార్యక్రమంలో భాగంగా స్నేహబంధం గుర్తు చేసుకుంటూ ఈ బంధం జీవితకాలం కొనసాగాలని పాటలకు అనుగుణంగా నృత్యము చేశారు. ఎక్కడున్నారు? ఎవరెవరు ఏం చేస్తున్నారు? కుటుంబ పరిస్థితులు ఏమిటి అన్నది ఒకరికొకరు తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడానికి మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ ను అన్ని వసతులతో అందించిన మహాలక్ష్మి సంస్థల అధినేత అంకాల్ రెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల 1987-1990 బ్యాచ్ బీఎస్సీ పూర్వ విద్యార్థి ఇంజేటి రంగేశ్వరరెడ్డిని పూలమాల వేసి శాలువతో సత్కరించారు. విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థినులకు చీరెలను అందజేశారు. మ్యూజికల్ చైర్స్ , బాల్స్ ఆట పూర్వ విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపింది. చివరగా పూర్వపు విద్యార్థులు బెలూన్ ఆట ఆడి అందరిలో ఆనందాన్ని నింపారు. ఇందులో శ్రీనివాసరెడ్డి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి రంగేశ్వర్ రెడ్డి సాధించారు.. భవిష్యత్తులోనూ ఇలా తామంతా కలవాలని పూర్వ విద్యార్థులు ఆకాంక్షించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. సూపర్డెంట్ రాంబాబు

విశాలాంధ్ర-నందికొట్కూరు: ప్రస్తుతం వర్షాకాలం కావున సీజనల్ వ్యాధుల పట్ల నందికొట్కూరు మున్సిపాలిటీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రాంబాబు అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి భారీగా వర్షాలు కురవడంతో పరిసర ప్రాంతాలలో నీటి కుంటలు, అదేవిధంగా త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. వీటి కారణంగా ముఖ్యంగా దోమల బెడద ఎక్కువ అవుతుందని వాటికి సంబంధించిన నియమాలను పాటించకపోవడం తో దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ జ్వరం, మెదడు వాపు వ్యాధి, చికెన్ గున్యా, వంటి వ్యాధులు సంభవిస్తాయని తెలిపారు. దోమల బెడదతో వ్యాధుల బారిన పడకుండా ఉండటం కోసం త్రాగే నీరును వేడి చేసి చల్లార్చి త్రాగాలని అలాగే తినే ఆహారాన్ని అప్పటికప్పుడు వండుకొని వేడి ఆహారం తీసుకోవాలని సూచించారు.నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో గుంతలు పూడ్చుకోవడం, వల్ల దోమలు వాల కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల తగిన రీతిలో శ్రద్ధ తీసుకొని చిన్నపాటి వాంతులు విరోచనాలు మరియు జ్వరం లాంటి లక్షణాలు కనిపించినా వెంటనే సమీపంలోని ప్రాథమిక వైద్యశాలకు వెళ్లి చూపించుకొని మందులు వాడటం చేత ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు.

మహా దార్శనికుడు రామోజీరావుకుఘన నివాళి

విశాలాంధ్ర-నంద్యాల : ఈనాడు దినపత్రిక వ్యవస్థాపకులు, రామోజీ ఫిలింసిటీ సృష్టికర్త, తెలుగు జాతి మరువలేని మహనీయుడు రామోజీరావు మృతి తీవ్ర విచారాన్ని కలిగిస్తోంది. జర్నలిజంలో ఉన్నతస్థాయి విలువల కోసం జీవితాంతం తపించిన వ్యక్తి. దినపత్రికలలో దేశంలోనే వినూత్న మార్పులకు నాంది పలికిన వ్యక్తి. అసాధ్యం అనిపించేలా రామోజీ ఫిలింసిటీ సృష్టించడంలో ఆయన దార్శనికత, పట్టుదల సంకల్పం అనన్య సామాన్యం. చక్కటి సామాజిక సందేశాలతో అనేక చిత్రాలను నిర్మించిన సినీ ప్రేమికుడు. ఈటీవీ స్థాపించి వివిధ భాషలలో విస్తరించి దేశంలోనే ఈటీవీకి ఒక ఉన్నత స్థానాన్ని కల్పించిన మహా మేధావి. విపుల, చతుర, తెలుగు వెలుగు, బాలభారతం వంటి మాస పత్రికల ద్వారా తెలుగు భాష ఔన్నత్యానికి, జర్నలిజంలో తెలుగు భాషకు పెద్దపీట వేసి ఆయన చేసిన కృషి తెలుగు భాషాభిమానులు ఎప్పటికీ మరువలేరు. రామోజీరావు మృతికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల లయన్స్ క్లబ్ మరియు వివిధ క్రీడా సంఘాలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నట్లు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు. నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవికృష్ణ, కళారాధన సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ఎంపీవి రమణయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పీవీ సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజులు పేర్కొన్నారు.

భూమా అఖిలప్రియకు మంత్రి పదవి ఇవ్వాలి

విశాలాంధ్ర-శిరివెళ్ల : ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి క్యాబినెట్ మినిస్టర్ పదవి ఇవ్వాలని మాజీ జడ్పిటిసి యామ గుర్రప్ప పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అమ్మవారి శాల ఎదురుగా ఉన్నటువంటి టిడిపి కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ గతంలో మంత్రిగా విధులు నిర్వహించిన భూమా అఖిలప్రియ నేడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గణ విజయం సాధించి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చారని అన్నారు. శిరివెళ్ల మండల కేంద్రంలోని కొన్ని బూతులలో టిడిపి మెజారిటీ తెప్పిస్తామని పార్టీ నేతలకు హామీ ఇచ్చినట్టుగానే అధిక మెజారిటీతో భూతులలో మంచి ఆధిక్యత లభించిందన్నారు. నమ్ముకున్న క్యాడర్ కోసం అండగా ఉంటూ పార్టీకి గత వైభం తెచ్చేందుకు అహర్నిశలు కృషిచేసిన భూమా అఖిలప్రియకు

క్యాబినెట్ మంత్రి పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని పార్టీ అధిష్టానానికి సూచించారు.

ప్రధాని మోదీతో ఏపీకి న్యాయం

విశాలాంధ్ర-డోన్ : దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఏపీకి న్యాయం జరుగుతుందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకటరమణ, టీడీపీ నాయకులు భూమా నాగన్న,ఆర్పిఐ నాయకులు తాదూరు హుస్సేనప్ప పేర్కొన్నారు.నరేంద్ర మోదీ నాయకత్వంలో మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకటరమణ ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నినాదాలు చేశారు.రాజ్యాంగం సంకల్పం శ్రీ నరేంద్ర మోదీ ద్వారానే సాధ్యమవుతుందని భారతదేశం మరింత అభివృద్ధి దశగా పరిపాలన ఉంటుందని, అలాగే నరేంద్రమోదీ లో క్యాబినెట్లో బడుగు, బలహీన వర్గాల పార్టీలు రిపబ్లిక్ అండ్ పార్టీ నుండి రామదాసు అత్తవాలి ని అదేవిధంగా

లోక్యం శక్తి పార్టీ నుండి చిరాకు పాస్వామ్ తీసుకోవడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు.

మద్దమ్మ అకస్మిక మరణం -సీపీఐకి తీరని లోటు

విశాలాంధ్ర-మహానంది: మహానంది పంచాయతీ సీపీఐ వార్డు సభ్యురాలు కామ్రేడ్ మద్దమ్మ అకస్మికంగా మృతి చెందింది. సీపీఐ జిల్లా సమితి ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. సీపీఐ నా యకులు మహానందిలోని ఆమె స్వగృ హంలో పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మహా నంది మండలంలో సీపీఐ ప్రజాసమస్యల కార్యక్రమంలో ముందుండి పోరాడమే కాకుండా మండల సహాయ కార్య దర్శిగా ఉన్న ఆమె కుమార్తె మహేశ్వ రమ్మకు అండగానిలుస్తూ ప్రోత్సహిస్తూ ఉండుండే వారన్నారు. గత పంచా య తీ ఎన్నికల్లో మహానంది పంచాయతీ వార్డు సభ్యుర్యాలిగా ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనిగుర్తు చేశారు. ఆదర్శ మూర్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆమె మర ణం పట్ల సీపీఐ జిల్లా సమితి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ.ఆమె కుటుం కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, మండల కార్యదర్శి ఆర్.సా మేలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుం జయుడు, మండల సహాయ కార్యదర్శు లు తుపాకుల వెంకటేశ్వర్లు, మహేశ్వర మ్మ, పార్టీ సభ్యులు, లక్ష్మయ్య ఆంజ నేయులు పార్టీ నేతలు, కార్యకర్తలు, తదతరులు పాల్గొన్నారు.

సిద్దేశ్వరం అలుగు నిర్మాణ ఆందోళనకు సీపీఐ జిల్లా సమితి సంఘీభావం

విశాలాంధ్ర- నంద్యాల: రాయలసీమ కరువు పరిష్కారానికి, శ్రీశైలం ప్రాజెక్టు జీవిత కాలం పెరగడానికి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈనెల 10న రాయలసీమ సాగునీటి సాధన సమితి చేస్తున్న ఆందోళనకు సీపీఐ జిల్లా సమితి సంపూర్ణ సంఘీభావం తెలియజేస్తూ ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొంటామని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చారిత్రాత్మక రాయలసీమ ఉద్యమ నేపథ్యంలో పాలకులు రాయలసీమ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రధాన రాజకీయ పార్టీలు రాయలసీమ అంశాలను తమతమ మ్యానిఫెస్టోలలో ప్రకటించాయని,కానీ పాలకులు పదేళ్లుగా ప్రకటనలతో కంటి తుడుపు చర్యలతో రాయలసీమను మోసం చేశారని ఆరోపించారు.దీంతో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు పురోగతి సాధించకపోగా, సాగునీటి నిర్మాణాలు శిధిల నిర్మాణాలుగా నేడు దర్శనమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన సాగునీటి హక్కులకు కేంద్రం గతేడాది అక్టోబర్‌లో తీసుకొచ్చిన గజిట్ నోటిఫికేషన్తో గండికొడుతున్నా,పాలక,ప్రతిపక్షాలు నోరుమెదపక రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు హక్కుగా ఉన్న నీటిని కూడా పొందకుండా ఉండే పరిస్థితిని కలగజేస్తున్నాయని విమర్శించా

రు. రాయలసీమ సమాజం ఇప్పుడు మేలు కోకపోతే రాయలసీమ భవిష్యత్తు అంధకారంలోకి పోతుంది. రాయలసీమ త్రాగు, సాగునీటి అవసరాలకు, పరిశ్రమల అవసరాలకు నీరు లభించని పరిస్థితి ఏర్పడుతుందని, దీంతో భావితరాలు రాయలసీమలో నివసించడానికి, యువత ఉద్యోగాలకు, మొత్తం మీద రాయలసీమ భవిష్యత్తుకు తీవ్ర విఘాతం కలుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఈనెల 10న చేపడుతున్న సిద్దేశ్వరం అలుగు 8వ వార్షికోత్సవంలో పెద్దఎత్తులో విద్యార్థులు, యువత, రైతులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగస్తులు, వివిధ వృత్తుల నిపుణులు, ప్రజలు పాల్గొని సీమ భవిష్యత్తుకు పాలకులపై ఒత్తిడి పెంచే కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.

రామోజీరావు మృతికి సీపీఐ జిల్లా సమితి సంతాపం

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు అనారోగ్యంతో తుది శ్వాస విడిచారని, వారి అకాల మరణానికి సీపీఐ జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్‌లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రామోజీరావు తెలుగుభాషాసంస్కృతికి, అభ్యున్నతికి ఈనాడు దినపత్రిక ద్వారా పెద్దపీట వేశారని గుర్తుచేశారు. సహజ పదకోశాలతో అన్యాయానికి గురవుతున్న అనేక మంది ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పత్రిక ద్వారా అవిరాళంగా కృషి చేశారన్నారు. అన్నదాత మాసపత్రిక తీసుకొని రావడం ద్వారా వ్యవసాయ రంగంలో అనేక మెలకువలు చూపి అక్షర నీరాజనం చేశారన్నారు. పత్రికా ద్వారానే కాకుండా దేశంలోనే అన్ని భాషలలో వార్తా సంస్థలను స్థాపించి తెలుగు ఖ్యాతిని దేశవ్యాప్తంగా తెలియజేశారన్నారు. దేశంలోనే అందమైన రామోజీ ఫిలిం సిటీని నిర్మించాడని, ఈటీవీ ద్వారా ప్రసారమయ్యే పాడుతా తీయగా ద్వారా ఎందరో గాయకులకు మంచి జీవితాన్ని అందించాడన్నారు.రామోజీరావు మరణం దేశానికి తీరని లోటన్నారు.ఆయన మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

ఘనంగా ఎస్టీయూ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : స్థానిక సలాం ఖాన్ ఎస్టీయూ భవనం నందు ఆ సంఘం కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 78వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి జండా ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టికె జనార్దన్, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు సుంకన్న, రాష్ట్ర పూర్వ కార్యదర్శి షఫీ, సిటీ యూనిట్ రాముడు లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయూ హైదరాబాద్ సంస్థానంలో ఉపాధ్యాయుల కడగండ్లను గూర్చి ఫయామ్ అనే దినపత్రికలో ఎత్తిచూపుతూ బానిస సంఖ్యలను బద్దలు కొట్టాలని ఉపాధ్యాయులకు ఫయం సంపాదకులు కాజీ అబ్దుల్ గఫార్ పిలుపు నిచ్చిన నేపథ్యంలో 1946న మద్దుం మోహియుద్దీన్ ఇంట్లో ఉపాధ్యాయులు సమావేశమై హైదరాబాద్ స్టేట్ టీచర్స్ యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు వీణా విజయ రామ రాజు , వి.పి. రాఘవాచారి,పి రామమూర్తిలు నీతి, నిజాయితీ ,నిబద్ధత, క్రమశిక్షణతో వారి జీవితాలను త్యాగం చేస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పురోభివృద్ధికి పాటుపడినారని చెప్పారు. పే రివిజన్ కమిషన్ ఏర్పాటు ,అప్రెంటి షిప్ రద్దు వంటి ఎన్నో సౌలభ్యాలు ఎస్టీయూ పోరాటాల ఫలితమే అన్నారు.నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ నిరంతరం విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తుందన్నారు.ఇటీవలనే కర్నూలు జిల్లాలో 75వ వసంతాల వజ్రోత్సవ వేడుకలను ఘనంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా జరుపుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో సంఘ నిర్మాణం కోసం పటిష్టత కోసం విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం నాయకులుగా మన మందరం త్యాగాలకు సిద్ధం కావాలన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టబోయే నూతన ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ ,కార్మిక, పెన్షనర్ల సమస్యలు పాత పెన్షన్ అమలు చేయాలని,ప్రాథమిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన జీవో నెంబర్ 117 రద్దు చేయాలని, నిత్యవసర ధరలు పెరుగుతున్న కారణంగా 30% మధ్యంతర భృతిని వెంటనే మంజూరు చేయాలని, జీరో సర్వీస్ తో ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు చేపట్టాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, ఏకీకృత సర్వీస్ నిబంధనలను సాధించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎం టీ ఎస్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

అమ్మ అందుల పాఠశాల విద్యార్థులకు నిత్యవసర సరుకులు, పండ్లు పంపిణీ: ఎస్టీయూ 78వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని రాయలసీమ యూనివర్సిటీ దగ్గర పసుపులరోడ్డులోని అమ్మ అందుల పాఠశాలలోని ఇంటర్, డిగ్రీ, పీజీ ,బీఈడీ చదువుతున్న విద్యార్థులకు 25 కేజీల సోనమసూరి బియ్యం, కందిపప్పు, నూనె, పసుపు, కారం, కూరగాయలు, అరటి పళ్ళ తో పాటు వారి ఖర్చుల నిమిత్తం రు.2 వేల నగదును వారికి అందజేశారు.సీనియర్ నాయకులు మహమ్మద్ షఫీ, శేఖర్, సుధీర్, పాలయ్య, రాముడు, సురేష్, గోవింద నాయక్, గోవిందు, మిన్నెల, హనుమంతరెడ్డి, దేవదాసు, మాదన్న, మల్లికార్జున, నాగరాజు, బాలకృష్ణ, మూర్తిజావలి, చిన్నహనుమంతు, నాగేశ్వరరావు, జాకీర్, ముదసిర్ అహమ్మద్ హజ్రత్అలీ, మహేష్ ,ధనుంజయ, శ్రీధర్, ఏల్ల నాగరాజులు పాల్గొన్నారు.

ఉద్యమాల ఫలితమే ప్రస్తుత సౌలభ్యాలు

ఎమ్మిగనూరు: 77 ఏళ్ల ఉద్యమ చరిత్ర కలిగి అనేక ఆందోళనలు, ప్రాతినిధ్యాలు చేసిన ఫలితమే నేడు అనుభవిస్తున్న సౌలభ్యాలని ఎస్టూయు రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు తెలిపారు.ఎమ్మిగనూరు లోని ఎస్టీయూ తాలూకా కార్యాలయంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టూయూ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం శ్రీ అడివన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు ఎస్టూయూ పతాకాన్ని ఎగురవేసి సంఘ ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్టూయూరాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి %ఎ%.తిమ్మన్న మాట్లాడుతూ 1958లో చేసిన మహా ప్రదర్శన ద్వారా మొదటి పీఆర్సీ సాధించుకున్నామని, 1963 లో పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్, రీ గ్రూపింగ్ స్కేలు తదితర సౌలభ్యాలు, 1997లో వేలాదిమంది మహిళా టీచర్లతో "చైతన్య కేతనం" పేరుతో మహిళా సదస్సు నిర్వహించి మహిళా టీచర్లకు ఐదు రోజుల ప్రత్యేక సెలవు సాధించిన ఘనత ఎస్టూయూ మహిళా విభాగానికి దక్కింది అన్నారు. 2011 సెప్టెంబర్ లో అప్రెంటిస్ రద్దు కొరకు లక్ష వినతి పత్రాలు సమర్పించి ఇందిరా పార్కు వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన ఎస్టియు నాయకుల పోరాటానికి ప్రభుత్వం స్పందించి దిగివచ్చి అప్రెంటిస్ రద్దు చేసిందని తెలియజేశారు ఈ ఘనత సాధించడంలో ఎస్టియు ముందు వరుసలో ఉందని పేర్కొన్నారుఉద్యమ నాయకుల త్యాగనిరతిని కొనియాడుతూ ఇప్పటి తరం నాయకులు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వ బడులను పరిరక్షించుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్స్ బాబయ్య, అడివన్న, ఎల్లప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగభూషణం, తిమ్మరాజు, నాగరాజు, రామచంద్ర సీనియర్ నాయకులు కోటప్ప, మల్లప్ప, నాగరాజు, లక్ష్మన్న, వెంకటరాముడు, చంద్రశేఖర్, భాస్కర్, సిద్ధ లింగమూర్తి, ఈరన్న, నాగేశ్వరరావు, వెంకటేశులు, ఎల్లప్ప, వెంకటేశ్వర్ రెడ్డి, ఉరుకుంద చారి, నీలకంఠ, కేశవయ్య, భాగ్యరాజు, మల్లికార్జున, వివిధ మండల నాయకులు సురేష్ ,శేఖర్, ఏసేపు, శంకర్, రాముడు, మహబూబ్ బాషా, శీలప్ప, చిన్న తిమ్మన్న, లక్ష్మన్, నాయక్, రంగన్న, రంగస్వామి, గురుసాగర్, దరగయ్య, ఆనంద్, దామోదర్, రామకృష్ణ, ప్రేమ్ కుమార్, శ్రీనివాసులు, నారాయణరెడ్డి లతోపాటు అనేకమంది ఎస్టియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదోని రూరల్: నిరంతరం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆలుపెరగని పోరాటాలు చేస్తున్న మొనగాడి ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ 78వ ఆవిర్భావ దినోత్సవం ఆదోని రీజినల్ నాయకుల ఆధ్వర్యంలో మునిసిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా నాయకులు నాగేంద్రప్ప అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్టీయూ రాష్ట్ర మజీ ప్రధాన కార్యదర్శి తిమ్మన్న,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు రమేష్ నాయుడు హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు లోక్య నాయక్, వీరచంద్ర యాదవ్, రవి, భీమరాజ్, శ్రీనివాసులు, తిమ్మప్ప, అయ్యప్ప, హనుమన్న, నారాయణ, జ్యోతిమూర్తి, ప్రసాద్, ఉరుకుందప్ప, రాముడు, శ్రీనివాసులు, కాశీ విశ్వనాథ్, జంబులయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.